## సాక్షి 24|7

గుంటూరు సిటీ — శనివారం 26-5-2012

### పర్యావరణంపై అవగాహన అవసరం

బాలల జాతీయ చైతన్య యాత్ర సభ్యులతో కలెక్టర్ విష్ణు



## పర్యావరణ పరిరక్షణపై బాలల చైతన్య యాత్ర

తునిటౌన్ మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ వాతావరణ మార్పులపై బాలల జాతీయ చైతన్య యాత్ర బుధవారం తుని గొల్లప్రోలు సెంటర్ చేరుకొంది. ఈ సందర్భంగా చిన్నారులు కొండలను పరిరక్షించండి నదీజలాలను కాపాడండి అడవులను పరిరక్షించండి మానవ మనుగడకు కృషి చేయండి అలాగే సముద్రమును కలుషితం చేయవద్దు. కోట్ల జీవుల్లో మనిషి ఒక్క జీవి అని అలాగే రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులు ముద్దు అని అడవులు అంతరిస్తే జీవరాశి కనుమరుగు అవుతుందని చిన్నారులు నినాదాలతో తెలియజేశారు. కార్యక్రమం విశాఖనుంచి చెన్నై వరకు కొనసాగుతుందని ఆర్గనైజర్ శశిప్రభ తెలియజేశారు. కార్యక్రమంలో ప్రగాడ చక్రరావు, ఆకెళ్ళ శాస్త్రి చిన్నారులు అనంతలక్ష్మి, వాసు, లలిత, రజని పాల్గొన్నారు



పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చిన్నారులు

23-5-12 బుధవారం — సూర్య పేజీ 11

## Friday 25 May 2012 31

Vijayawada Chronicle



**SIGN DRIVE** | Youth participate in a signature campaign launched by an NGO on protection of environment at Tummalapalli Kalakshetram in Vijayawada on Thursday. — DECCAN CHRONICLE

## సాక్షి 24|7

విజయవాడ — శుక్రవారం 25-5-2012

### కాలుష్య రహిత సమాజాన్ని అందించాలి



మాట్లాడుతున్న శివశంకర్

## సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

### పర్యావరణంపై బాలల చైతన్య యాత్ర



25-5-12, శుక్రవారం విజయవాడ — సూర్య పేజీ 2

## ఆంధ్రజ్యోతి

విజయవాడ — 16 పేజీలు

శుక్రవారం ★ 25-05-2012





రేపటి తరానికి

### కాలుష్యంలేని సమాజాన్ని అందిద్దాం

Sakshi - 13/6/11

### సీఫా సేవలు అభినందనీయం





SAKSHI 13-06 2011

MPDO Nirmala appreciated CeFHA organization for supporting the tribal welfare. Check dam was inaugurated by MPDO Nirmala in Anuku village. On this occasion she speaks, CeFHA organization established a check dam which is useful for tribal people. And she expects same with the organization in the future. CeFHA director Sasi Prabha says, check dam is established for cultivation of the indigenous crops and vegetables, and not to waste the water in rainy season, water can store in check dam, so far it will be useful for cultivation to the tribal people. And they also incorporated the motor pipes in the dam to lift the water. And the organization is organizing more developing programs in future. In this program ex-service tasildar jayarao and CeFHA staff and village people are participated

# వృత్తివిద్యతో మహిళలకు అదనపు ఆదాయం

## పచ్చళ్లు తయారీపై మహిళలకు 'సిఫా' శిక్షణ



కొయ్యూరు, మార్చి17, ప్రభాతవార్త

ఆరురకాల పచ్చళ్లు తయారీపై సిఫా సంస్థ(బాలస్నేహ ప్రాజెక్టు) ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సంస్థ డైరెక్టర్ డా.సిషిప్రభ ఆధ్వర్యంలో మండలంలోని చిట్టింపాడు, గోపవరం, రామాపురం గ్రామాల్లో మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఇందులోభాగంగా ఈనెల 16న మండలంలోని చిట్టింపాడుకు చెందిన 20మంది డ్వాక్రాపొదుపు సంఘాల సభ్యులకు టమాటా, గోంగూర పచ్చళ్లు తయారుచేయువిధానాం, ప్యాకింగ్‌చేయువిధానం, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షకురాలు ఎం.సరళ శిక్షణనిచ్చారు. వివిధరకాల పచ్చళ్ల తయారీకి అదనరమైన ముడిసరుకులను వివరించారు. సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.సురేష్ మాట్లాడుతూ మహిళలంతా పచ్చళ్లతయారీ విధానాన్ని తెలుసుకుని, ఇళ్లవద్దనే ఉంటూ, పచ్చళ్లుతయారుచేసి అదనపు ఆదాయం పొందవచ్చునన్నారు. స్కిల్ కోఆర్డినేటర్ బి.హరిప్రసాద్ మాట్లాడుతూ-మహిళలు వృత్తివిద్య శిక్షణలో పాల్గొని వృత్తినైపుణ్యత పొందినట్లయితే ఉపాధిఅవకాశాలు పొందేందుకు వీలుకలుగు తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నేమాని నూకాలమ్మ మాట్లాడుతూ మహిళలంతా వృత్తివిద్యలో శిక్షణ పొందడానికి ఆసక్తికనబర్చాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది ఎ.రాజేశ్వరి, మేరీస్వప్న, తులసి, ఆదిలక్ష్మి, పలువురు డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.



సిఫా సంస్థ అధ్వర్యంలో సోమవారం గ్రీన్ అంబాసిడర్స్ కలెక్టివ్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ చిల్డ్రన్ లెడ్ నెట్‌వర్క్ డైరెక్టర్ డా. శశిప్రభ అధ్వర్యంలో స్కూల్స్‌లో విద్యార్థులకు పక్షుల దినోత్సవం, పక్షులకు నీటిని అందించడం, పక్షుల గూళ్లు పెట్టే చెట్లు పెంచాలి నీటిని వృధా చేయ్యకూడదు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
(విశాఖపట్నం - ప్రభాతవార్త)

# గొప్పువీధిలో కొండచీపుర్లు తయారీ కేంద్రం

కొయ్యూరు, మార్చి 25, ప్రభాతవార్త



గుంజ్‌సంస్థ సహకారంతో సిఫా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని డౌనూరు పంచాయితీ, గొప్పువీధిలో శుక్రవారం కొండచీపుర్లు తయారీకేంద్రాన్ని నర్సీపట్నం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.ప్రభాకర్‌రావు ప్రారంభించారు. స్థానికంగా ఉన్న సుమారు 15 మంది మహిళలు శ్రీలహరికృష్ణ మహిళా సంఘంగా ఏర్పడి సిఫా సంస్థ ఆధ్వర్యంలో శిక్షణపొంది ఆటుపై కొండచీపుర్ల తయారికేంద్రాన్ని ఏర్పాటుచేసుకుని చీపుర్లను తయారు చేయడం జరిగింది. చీపుర్లను ఆకర్షణీయంగా తయారు చేయడానికి అవసరమైన మెళకువలను సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎ.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ చీపుర్ల తయారీ ద్వారా ఉపాధి పొందుతున్న మహిళలను అభినందిస్తూనే, తయారీ కేంద్రానికి ఎటువంటి సహాయసహకారాలు అవసరమైనా అందిస్తానని హామీఇచ్చారు.కార్యక్రమంలో సిఫా ప్రతినిధి హరిప్రసాద్, సిబ్బంది,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

Sat, 26 March 2022
https://epaper.vaartha.com/c/67040959



# కొండచీపుళ్ల తయారీ ద్వారా ఉపాధి



చీపుళ్ల తయారీపై శిక్షణ పొందుతున్న మహిళలు

కొయ్యూరు: కొండచీపుళ్ల తయారీ ద్వారా మహిళలు ఉపాధి పొందవచ్చని సిఫా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ .శశిప్రభ అన్నారు. డౌనూరు పంచాయతీ గుమ్మడివానిపాలెంలో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండచీపుళ్ల తయారీ శిక్షణ కేంద్రాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ మూడు రోజుల పాటు 15 మంది మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమన్వయకర్తలు రాజేశ్వరి,స్వప్న, తులసి, ట్రైనర్లు శ్రీనివాస్, సత్యనారాయణ, సంస్థ చెందిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు కొండచీపుర్ల తయారీపై శిక్షణ

కొయ్యూరు, ఆగస్టు14, ప్రభాతవార్త



మండలంలోని డౌనూరుపంచాయితీ, గుమ్మడివానిపాలెంలో సిఫా సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రామహిళలకు కొండచీపుర్లు తయారీపై శిక్షణకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణకేంద్రాన్ని సిఫా డైరెక్టర్ డా.శశిప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డా.శశిప్రభ మాట్లాడుతూ మూడురోజులపాటు 15మంది డ్వాక్రా మహిళలకు ఈ శిక్షణనివ్వనున్నట్టు వివరించారు. మహిళలు స్వయంఉపాధి సాధించడమే ఈ కొండచీపుర్ల శిక్షణాకేంద్ర నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. మహిళలు రోజువారీ సాధారణ సంపాదనతోపాటు అదనపు ఆదాయం సాధించేందుకు ఈ శిక్షణ ఉపకరిస్తుందని సిఫా సంస్థ కోఆర్డినేటర్ బి.హరిప్రసాద్ అన్నారు. మహిళలు కొండచీపుర్ల తయారీలో శిక్షణపొంది, స్వయంఉపాది సాధించడం వారికి ఆర్థికంగా ఎంతో ఉపకరిస్తుందని ఉమెన్ కోఆర్డినేటర్స్ రాజేశ్వరి, స్వప్న, తులసి అన్నారు. కాగా శిక్షకులు శ్రీనివాస్, సత్యనారాయణ మాట్లాడుతూ కొండచీపుర్లు తయారీలో మెళకువలు, మార్కెటింగ్‌విధానాలపై వివరించారు. కార్యక్రమంలో పొదుపుసంఘాల సభ్యులు నారాయణమ్మ, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

5:46 AM



అవగాహన కల్పిస్తున్న సంస్థ నిర్వాహకులు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాశక్తి-కోటవురట్ల:** పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని మండల కేంద్రంలో గురువారం సిఫా సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సంస్థ నుండి సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొడవట్ల సచివాలయంలో వివిధ పండ్ల మొక్కలు నాటారు, ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, వాతావరణంలో మార్పులు సంభవించకుండా భూపరిరక్షణకు అంతా నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సచివాలయం జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, డాక్టర్ అన్నపూర్ణ, జయహో భారత్ రాష్ట్ర కార్యదర్శి మైలపల్లి త్రిమూర్తులు, పలువురు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవ నిర్వహణపై సదస్సు



కోటవురట్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ప్రపంచ ధరిత్రి దినోత్సవ నిర్వహణపై సీపా సంస్థ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. వాతా వరణ మార్పులు, భూపరిరక్షణ అలాగే సంక్షో భంపై అవగాహన నివారణాచర్యలు తదితం అంశాలను ఈ సదస్సులో చర్చించారు. గ్రీన్ అంబాసిడర్ నెట్‌వర్కు ఆధ్వర్యంలో జరిగిఈ సదస్సులో భూసంరక్షణకొరకు అంతా భాద్యత వహించి అవగాహన కల్పిస్తూ సీపాకార్యాలయం నుండి శాంతిర్యాలీగా మండల కేంద్రం వరకూ నిర్వహించారు. అనంతరం స్థానికకోటఉరట్ల సచివాలయం ఆవరణలో పండ్లమొక్కలను నాటారు. గ్రామసర్పంచ్ అనిల్‌కుమాం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యతగా అన్నారు. సేవాసంస్థ డైరెక్టర్ శశిప్రభమాట్లా డుతూ సీపా సంస్థ ద్వారా నిరుపేదలకు బడుగు, బలహీన వర్గాలకు వైద్యంవ్యవసాయం, మహిళా అభివృద్ధి కార్యక్రమాలు, బాలలహక్కులు పరిరక్షణ, వ్యవసాయంపెకార్యక్రమాలు నిర్వహి స్తుందని తెలియచేసారు. ఈ సంధర్భంగా బాలలకు వివిధపోటీలునిర్వహించి బహుమతులను ముఖ్యుల తిది చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారి సుబ్రహ్మ ణ్యం ఎస్‌బిసిసి విశాఖపట్నం కోఆర్డినేటర్ ప్రసాద్, ఎన్‌ఆర్‌ఇజిఎస్, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్, రూ రల్‌డ వలప్‌మెంట్ డాక్టర్ అన్నపూర్ణ సత్‌పతి విజయనగరం, విశాఖపట్నం మైలపల్లిత్రిమూర్తులు జైభా రత్‌రా ష్ట్రప్రధానకార్యదర్శి గుడాలరమణ, సీపా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# ఆటోడ్రైవింగ్‌పై శిక్షణ ప్రారంభం

**కొయ్యూరు:** మండలంలోని డౌనూరులో గిరిజన యువతీ, యువకులకు ఆటో డ్రైవింగ్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. విశాఖకు చెందిన కన్సర్న్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పి.కె.జోషి మాట్లాడుతూ రవాణా రంగంలో ఆటోలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. కుటుంబ జీవన పోషణ కోసం మహిళలు కూడా ఆటో డ్రైవింగ్ నేర్చుకుంటున్నారన్నారు. ఆశక్తి ఉన్న మహిళలు ఆటో డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిఫా సంస్థ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. డ్రైవింగ్‌లో మహిళలు కూడా భాగస్వామ్యం కావడం



జెండా ఊపి ఆటో డ్రైవింగ్‌పై శిక్షణ ప్రారంభిం జోషి, శశిప్రభ తదితరులు

ఆనందంగా ఉందన్నారు. సర్పంచ్ పొట్టిక భవ బూత్ కమిటీ కన్వీనర్ పోతురాజు, డ్రైవింగ్ ఇ క్టర్ నాగూర్, స్కిల్ కో-ఆర్డినేటర్ హరిప్రసాద్ తరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ ఉచిత శిక్షణ అభినందనీయం

**కొయ్యూరు, న్యూస్‌టుడే:** డౌనూరు గ్రామంలో సీఫా సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువతకు ఉచితంగా ఆటో డ్రైవింగ్ శిక్షణను కన్సర్న్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పీకే జోస్ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 10 మంది పురుషులు, అయిదుగురు మహిళలకు నెలరోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. గిరిజన మహిళలకు కూడా ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. సీఫా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ శశిప్రభ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి భవానీ, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ప్రభుదాసు, సీఫా సంస్థ సిబ్బంది, డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ నాగూర్, స్కిల్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవింగ్ శిక్షణ ప్రారంభిస్తున్న డాక్టర్ పీకే జోస్

---

## ముగిసిన డ్రైవింగ్ శిక్షణ

**కొయ్యూరు, న్యూస్‌టుడే:** ఆటో నడపడంలో పురుషులతోపాటు మహిళలకూ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని లైన్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎ.గోపాలరావు అన్నారు. డౌనూరులో సీఫా, కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 15 మందికి డ్రైవింగ్ శిక్షణ బుధవారంతో ముగిసింది. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. సీపా సంస్థ డైరెక్టర్ డాక్టర్ శశిప్రభ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కన్సర్న్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.కె.జోస్, సిఫా కోఆర్డినేటర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు అందిస్తున్న లైన్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ జిల్లా గవర్నర్ గోపాలరావు

## జీవనోపాధికి ఆటో డ్రైవింగ్ తోడ్పాటు

**కొయ్యూరు, జూలై 31:** యువత జీవనోపాధితో పాటు ఆర్థికాభివృద్ధికి ఆటో డ్రైవింగ్ దోహదపడుతుందని సీఈఎఫ్‌హెచ్‌ఏ ట్రస్టు వ్యవస్థాపకులు శశిప్రభ పేర్కొన్నారు. డౌనూరు చెక్‌పోస్టు ఆవరణలోని మైదానంలో సోమవారం ఆటో డ్రైవింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ట్రస్టు ఎండీ పీకే జోషి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శశిప్రభ, జోషి మాట్లాడుతూ సామాన్య మానవుడు తక్కువ ఖర్చుతో ప్రయాణించే సాధనం ఆటో అన్నారు. రవాణా రంగంలో ఆటో కీలకపాత్ర పోషిస్తున్నదని, దీన్ని నేర్చుకోవడం ఉపాధి పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.పోతురాజు, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ప్రభుదాసు, డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ నాగూర్, స్కిల్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.